ఎపి వీక్లీ
apweekly.com
ప్రవాసాంధ్ర

3/19/2007

# ప్రసాద్‌కు ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ అవార్డు





చార్లెస్ యంగ్, బాబ్ హాప్కిన్స్, టాన్యా పింటో, ప్రసాద్ తోటకూర, డోరీన్ య్యా,క్రిష్టీ(బిల్‌బెర్న్‌స్టైయిన తరఫున

డల్లాస్(టెక్సాస్): ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ సంస్థ 25వ వార్షికోత్సవ సందర్భంగా సమాజసేవ, న్యాయబుద్ధి, దయాగుణం, అహింసా సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తులను మార్చి 16న టెక్సాస్ రాష్ట్రం, ఇర్వింగ్‌లోని సంస్థ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో సన్మానించింది. యువ పియానిస్టు ప్రీతిగోపాల్ పియానో సంగీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. 'సక్సెస్ నార్త్ డల్లాస్'కు చెందిన బిల్ వాలెస్ సమన్వయకర్తగా వ్యవహరించగా సంస్థ గౌరవాధ్యక్షుడు జాన్ ఆస్‌బార్న్

ముఖ్యోపన్యాసం చేశారు.' ఆర్ట్ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' సంస్థ, సోదర సంస్థ 'ఇంటరె ్నషనల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ వేల్యూస్' శాఖలు ప్రపంచవ్యాప్తంగా 150 ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి కూడా వీటిని గుర్తించింది. ఈ సంస్థల కార్యకలాపాల వల్ల అంతర్జాతీయంగా 25మిలియన్ల మంది లబ్ధి పొందారు.

కాగా ప్రస్తుత కార్యక్రమంలో పలువురు ప్రముఖ వ్యక్తులకు అవార్డులను ప్రదానం చె 'శారు.

డల్లాస్‌కు చెందిన పోలీస్ అధికారి చార్లెస్ యంగ్ తన 27 ఏళ్లలో శాఖాపరంగా పలు ప్రశంసలు పొందారు. ఆయన నేతృత్వంలో పలు ఇతర అధికారులకు కూడా అవార్డులు వచ్చాయి.ఆయన పలు నూతన ఆవిష్కారాలను కూడా చేశారు.

బాబ్‌హోప్కిన్స్ ప్రముఖ దాతగా పేరుగాంచారు. 'ఫిలాంత్రపీ వరల్డ్' మ్యాగజైన్‌కు ఆయన సంపాదకుడు.

టాన్యామోనాలిసా పింటో ఆస్ట్రేలియాలో చదువుకుని 1999లో డల్లాస్‌కు వచ్చారు. ఆమె తండ్రి పర్యాటక పరిశ్రమలో ఉన్నందువల్ల ఆమె ప్రపంచంలోని పలు దేశాలలో ' పర్యటించారు. పర్యాటన, యోగా ఆమెకు ఇ ష్టం. తన ఉద్యోగాన్ని ఆమె వదలుకుని భారత్‌లో మదర్ థెరిస్సా అనాథాశ్రమంలో పనిచేసేందుకు వచ్చారు. తరువాత ఆ అనుభవాల ఆధారంగా 'బాల్‌దాన్ చారిటీస్' సంస్థను ఆమె స్థాపించారు.

గత 15 సంవత్సరాలుగా ఆసియా, అమెరికా సమాజాలకు సేవ చేస్తున్న తోటకూర ప్రసాద్‌కు కూడా ప్రత్యేక గుర్తింపు అవార్డు ప్రదానం చేశారు. ఇండియా అసోసియె 'షన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(ఐఎఎన్టి)కి ఆయన అధ్యక్షునిగా పనిచేశారు. తెలుగుఅసోసియె 'షన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(టాన్‌టెక్స్)కు కూడా అధ్యక్షునిగా పనిచేశారు. ప్రస్తుతం ఇండి యన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఇటీవలె ' తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా)కు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన సేవాగుణాలు పలువురి ప్రశంసలు పొందాయి. ఆయనకు 'ఔట్‌స్టాండింగ్ కమ్యూనిటీ సర్వీస్', అవార్డును 2001లో టెక్సాస్ గవర్నర్ రిక్ పెర్రీ ప్రదానం చేశారు. కేర్ సంస్థ స్పెషల్ రికగ్నిషన్ అవార్డు, బెస్ట్ ఎన్ఆర్ఐ అవార్డు, తానా బెస్ట్ సర్వీస్ అవార్డ్, ఐటిసిఎల్ఎ నుంచి ఇంటర్నేషనల్ కమ్యూనిటీ అవార్డులను పొందారు.

శరణార్థులకు, వలస వచ్చినవారికి సేవలు అందించినందుకు బిల్ బెర్న్‌స్టెయిన్‌కు అవార్డును ప్రదానం చేశారు.

ఎయిడ్స్ సర్వీసెస్ ఆఫ్ నార్త్ టెక్సాస్‌లో పదేళ్లపాటు వలంటీరుగా సేవలు అ ంది ంచిన డోరీన్‌రూ కూడా అవార్డును అందుకున్నారు.